క్లుప్తంగా

అలరించిన నాటక ప్రదర్శన



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఆదివారం అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రదర్శించిన 'సంఘం శరణం గచ్ఛామి' అనే నాటకం ఎంతగానో అలరించింది. ప్రదర్శనలో 20 మంది సభ్యులు పాల్గొన్నట్లు అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ జగ్గారావు తెలిపారు. అంబేడ్కర్ చరిత్రను ప్రజలలో తీసుకెళ్లడమే తమ ధ్యేయమన్నారు. డా. రామ్మోహన్ రాజలింగం తదితరులు పాల్గొన్నారు

నగరంలో రక్తదాన శిబిరం



నిజామాబాద్‌అర్బన్: నగరంలో ఆదివారం రెడ్ క్రాస్ సొసైటీ, గీత భవనం, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఇందూరు సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. భారతరత్న, స్వర్గీయ పీవీ నర్సింహరావు జయంతి వేడుకల సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఇందూరు అధ్యక్షుడు కిరణ్ కుమార్ దేశ్‌ముఖ్ తెలిపారు. సుమారు 20మందికిపైగా రక్తదానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు రొట్టె సురేష్, కోస్లి చంద్రశేఖర్, వైగర్క ర్ లక్ష్మణ్, జనగామ చంద్రశేఖరశర్మ, మల్లికార్జున్, సౌమ్య లక్ష్మీనారాయణ, భరద్వాజ్ తోట రాజశేఖర్, శ్రీశైలం, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్లపై వెంటనే విచారణ చేపట్టాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): చిట్టిమిల్ల హరిప్రసాద్ ఆర్యవైశ్య జూనియర్ కళాశాల భూముల అక్రమ రిజిస్ట్రేషన్లపై ప్రభుత్వం విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం నగర శివారులోని బోర్గాం(పి) బ్రిడ్జి వద్ద గల కళాశాల భూములను నాయకులు సందర్శించారు. ఈసందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ.. కళాశాల భూములపై అర్బన్, రూరల్ ఎమ్మెల్యేలు స్పందించాలన్నారు. కళాశాలను నిర్మించి జిల్లా విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. గౌతమ్ కుమార్, కార్తీక్, ప్రిన్స్, సాయినాథ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

లైబ్రరీలో భోజనం అందించాలి



సుభాష్‌నగర్: నగరంలోని కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమౌతున్న నిరుద్యోగులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షురాలు అంజలి కోరారు. ఈమేరకు వారు ఆదివారం నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురిని తన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అంజలి మాట్లాడుతూ.. నిరుద్యోగులు అద్దె గదుల్లో వంట చేసుకునేందుకు సమయం వృథా కాకుండా కేంద్ర గ్రంథాలయంలోనే భోజనం ఏర్పాటు చేయించాలన్నారు. లైబ్రరీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. నిరుద్యోగులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు లావణ్య, శ్వేత, శ్రావ్య, తిరుపతి, సతీష్, అశోక్, అభి పాల్గొన్నారు.

కృష్ణమూర్తికి ఘన నివాళి



సిరికొండ: మండలంలోని తూంపల్లి గ్రామంలో ఆదివారం విప్లవయోధుడు చంద్రా కృష్ణమూర్తికి సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన పోరాటాలను కొనియాడారు. నాయకులు పిట్ల రామకృష్ణ, రమేష్, దామోదర్, సాయారెడ్డి, లింబాద్రి, కిషోర్, రమేష్, బాల్‌రెడ్డి, ఎర్రన్న, సాయిలు, శ్రీనివాస్, బాల్‌రాజ్, ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

అల్లుకున్న తీగలు.. పొంచి ఉన్న ప్రమాదం

- ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలపై పిచ్చిమొక్కలు
- మాధవనగర్‌లో విద్యుత్ వ్యవస్థ దుస్థితి
- చోద్యం చూస్తున్న ట్రాన్స్‌కో అధికారులు



మాధవనగర్ గ్రామంలో విద్యుత్ స్తంభాలకు అల్లుకున్న పిచ్చిమొక్కల తీగలు

నిజామాబాద్ రూరల్: నగర పరిధిలోని 4వ డివిజన్‌కు చెందిన మాధవనగర్‌లో విద్యుత్ వైర్లు, స్తంభాలతో ప్రమాదం పొంచి ఉంది. పలు చోట్ల ట్రాన్స్‌ఫార్మర్‌తోపాటు స్తంభాలు, వైర్లను చెట్ల కొమ్మలు, పిచ్చిమొక్కలు చుట్టేశాయి. కరెంటు తీగలను అల్లుకున్నాయి. దీంతో విద్యుత్ సరఫరాలో అంతరాయంతోపాటు ప్రమాదాలు జరుగవచ్చని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం వర్షకాలం నేపథ్యంలో విద్యుత్ సరఫరాపై అప్రమత్తంగా ఉండాల్సిన విద్యుత్ అధికారులు మాత్రం నిమ్మకునిరెత్తినవిధంగా వ్యహరించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





నిజామాబాద్-హైదరాబాద్ రోడ్డు పక్కన స్తంభం, ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలు

ఇదీ పరిస్థితి..

మాధవనగర్‌లోని ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పిచ్చి మొక్కలు, గడ్డిజాతి మొక్కలు ఏపుగా పెరిగాయి. విద్యుత్ వైర్ల కింద ఉన్న మొక్కలు పెరిగి వైర్లను తాకుతున్నాయి. అదేవిధంగా గ్రామంలో రోడ్లపై ఉన్న కరెంటు స్తంభాల వద్ద మొక్కలు పెరిగి, వైర్లను అల్లుకున్నాయి. వర్షాలు కురిస్తే వర్షపు నీటికి కింద నుంచి పారిన చెట్ల తీగల నుంచి కరెంటు సరఫరా అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని విద్యుత్ అధికారులే చెబుతుంటారు. వాన పడితే విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని అధికారులు సలహాలు ఇస్తుంటారు. కానీ ప్రమాదాలు నివారించడానికి చర్యలు మాత్రం చేపట్టడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాలు జరుగక ముందే విద్యుత్ తీగలపై ఉన్న కొమ్మలను, అల్లుకున్న తీగలను తొలగించాలని, ట్రాన్స్‌ఫార్మర్ వద్ద శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి..

మాధవనగర్‌లో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పిచ్చి మొక్కలు మొలిచాయి . వాటిని తొలగించడంలో విద్యుత్‌శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వర్షాకాలంలో స్తంభాల వద్ద కరెంట్ సరఫరా అయ్యే అవకాశం ఉంది. వెంటనే అధికారులు స్పందించి స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మల వద్ద పిచ్చి మొక్కలను, తీగలను వెంటనే తొలగించాలి.

–స్వామి, మాధవనగర్

సీఎం, రూరల్ ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం





డిచ్‌పల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న నేతలు.. సిరికొండలో..

డిచ్‌పల్లి/ఇందల్వాయి/సిరికొండ : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీకి తీర్మాణం చేయడంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా డిచ్‌పల్లి, సిరికొండ, ఇందల్వాయి మండల కేంద్రాల్లో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. రైతులకు రూ.2 లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని అన్నారు. రుణమాఫీపై రైతుల పక్షాన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సీఎంకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. వివిధ మండలాల అధ్యక్షులు అమృతాపూర్ గంగాధర్, రవి, నవీన్ గౌడ్, జిల్లా కార్యదర్శి ఎర్రన్న, డీసీసీ డెలిగేట్స్ వాసుబాబు, ధర్మాగౌడ్, శ్యాంసన్, డిచ్‌పల్లి ఎంపీపీ చిన్నోల నర్సయ్య, వైస్ ఎంపీపీ సాయిలు, నర్సారెడ్డి, మల్లేష్, ఎల్‌ఐసీ గంగాధర్, నర్సింగ్, కుందేళ్ల శ్రీనివాస్, బాకారం సంతోష్, దిగంబర్, ఇమ్మడి గోపి, సంతోష్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, గంగారెడ్డి, సుధాకర్, కర్నం మోహన్ తదితరులు పాల్గొన్నారు.



ఇందల్వాయి మండల కేంద్రంలో..

నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలి



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలని ఎన్ఎస్‌యూఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో వర్సిటీ మెయిన్ గేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎన్‌డీఏ, ఎన్‌టీఏల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వేణురాజ్, తెయూ అధ్యక్షుడు కొమిర శ్రీశైలం మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్ష పేపర్ లీకైనందున వెంటనే పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. లీకేజీ నిందితులపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనే పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు ఎలా లీకవుతున్నాయని ప్రశ్నించారు. తక్షణమే సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించి బాధ్యులుగా తేలిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నాయకులు స్వామి, సాగర్ నాయక్, ఆశిష్, రాజేందర్, శ్రీను రాథోడ్, నవీన్, మహేష్, అనిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

సంస్మరణ సభను జయప్రదం చేయాలి





జక్రాన్‌పల్లిలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ప్రజాపంథా నాయకులు.. మోపాల్‌లో..



సిరికొండ మండలంలో..

సిరికొండ/జక్రాన్‌పల్లి/మోపాల్(నిజామాబాద్‌రూరల్): విప్లవోద్యమంలో అలుపెరగని పోరాటం చేసిన డీవీ కృష్ణ సంస్మరణ సభను విజయవంతం చేయాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నాయకులు కోరారు. సిరికొండ, జక్రాన్‌పల్లి, మోపాల్ మండలాల్లో ఆదివారం డీవీ కృష్ణ సంస్మరణ సభ వాల్‌పోస్టర్లను ప్రజాపంథా నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 26న డీవీకే 2వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో ఆయన స్మారక స్థూపాన్ని ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు సంస్మరణ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. నాయకులు దేవరాం, రామకృష్ణ, దామోదర్, రమేష్, సాయారెడ్డి, రమేష్, లింబాద్రి, నజీర్, శ్రీనివాస్, అనిల్, టీకేదర్ లక్ష్మీ, నర్సయ్య, చంద్రప్ప సాయాగౌడ్, దండు గంగమల్లు, డప్పు గంగారాం, రాజు, మహేష్, వీరయ్య పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన



ధర్పల్లి: మండలంలోని సల్పాబండ తండాలో ఆదివారం గిరిజన ఆరాధ్య దైవం రామారావు మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా వేదపండితుల ఆధ్వర్యంలో విగ్రహానికి ప్రత్యేక పూజలు, యజ్ఞం నిర్వహించారు. గిరిజనులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి భోగి బండారు నిర్వహించారు.

నృసింహస్వామికి జెడ్పీచైర్మన్ పూజలు

నిజామాబాద్ రూరల్: కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం చుక్కాపూర్ నృసింహస్వామి ఆలయాన్ని ఆదివారం నిజామాబాద్ జిల్లాపరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు, కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, సన్మానించారు. ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గ్రామదేవతలకు జలాభిషేకం



నిజామాబాద్ రూరల్: మండలంలోని ముబారక్‌నగర్‌లో ప్రజలు ఆదివారం గ్రామదేవతలకు జలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా వీడీసీ ఆధ్వర్యంలో గంగాజలాన్ని గ్రామంలో డప్పువాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు. ప్రతి సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి, పంటలు పండాలని కోరుతూ, జలాభిషేకం నిర్వహించినట్లు వీడీసీ ప్రతినిధులు తెలిపారు.

శ్యామాప్రసాద్ ముఖర్జీని ఆదర్శంగా తీసుకోవాలి





నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్, బీజేపీ నాయకులు.. మొక్క నాటుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్: జనసంఘ్ వ్యవస్థాపక సభ్యుడు శ్యామాప్రసాద్ ముఖర్జీని యువత ఆదర్శంగా తీసుకోవాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి బలిదాన్ దివస్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో స్వచ్ఛభారత్ నిర్వహించి, మొక్కలు నాటారు. ధన్‌పాల్ మాట్లాడుతూ.. దేశ సమగ్రత, ఐక్యత కోసం హిందువుల్లో భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలు పెంపొందించడం ద్వారా జాతీయ పునర్నిర్మాణం జరుగుతుందనే లక్ష్యంతో శ్యామాప్రసాద్ ముఖర్జీ బీజేఎస్‌ను స్థాపించారని తెలిపారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ తన జీవితాన్నే అంకితం చేశారని కొనియాడారు. ఆ మహనీయుని త్యాగానికి గుర్తుగా బలిదాన్ దివస్ జరుపుకుంటున్నామని, ఆయన ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రధాని మోదీ పని చేస్తున్నారని తెలిపారు. నాయకులు, కార్పొరేటర్లు నాగోళ్ల లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, రాగి నారాయణ యాదవ్, మాస్టర్ శంకర్, మల్లేష్ యాదవ్, బద్దం కిషన్, గద్దం రాజు, పుట్ట వీరేందర్, ప్రభాకర్, ఆనంద్, ముత్యాలు, పల్నాటి కార్తీక్, రాథోడ్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

నేలకూలిన భారీ వృక్షం



పడిపోయిన భారీవృక్షాన్ని పరిశీలిస్తున్న గ్రామస్తులు

సిరికొండ: మండలంలోని కొండాపూర్ ఊర చెరువు వద్ద గల భారీ మర్రి వృక్షం ఆదివారం నేలకూలింది. అడుగు భాగంలో వేర్లు పుచ్చుపట్టిపోవడంతో చెట్టు దానంతటఅదే నేల కూలిందని వీడీసీ చైర్మన్ శ్రీధర్ తెలిపారు. ఈ వృక్షం చాలా పురాతనమైందని, వందల ఏళ్ల వయసు ఉంటుందని తెలిపారు. చెట్టు నేలకూలడంపై గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు. వృక్షం కింద ఎవరూ లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం జరుగలేదు.

సభను విజయవంతం చేయాలి

నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లో జూలై 1న నిర్వహించే లంబాడి హక్కుల సంఘం ఆవిర్భావ దినోత్సవ సభను జయప్రదం చేయాలని జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు చౌహన్ మోహన్ నాయక్ అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఆయన మాట్లాడారు. విద్యావంతులు, గిరిజన మేధావులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, రాజకీయ, విద్యార్థులు సభకు తరలిరావాలని కోరారు. నాయకులు సేవాలాల్, ప్రేమ్‌దాస్, రమేష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌వోబీని నిర్మించాలి

నవీపేట: మండల కేంద్రంలో ఆర్‌వోబీ(రైల్వే ఓవర్ బ్రిడ్జి)ని నిర్మించాలని జన వికాస్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు తెడ్డు పోశెట్టి కోరారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడారు. బాసర రహదారిపై ఉన్న రైల్వే గేటుతో ప్రతి రోజు ట్రాఫిక్ సమస్య ఎదురవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రోజు 50 నుంచి 60 సార్లు గేటు పడడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఎంపీ ధర్మపురి అరవింద్ చొరవ తీసుకుని నిజామాబాద్‌లోని మాధవనగర్, అర్సపల్లిల మాదిరిగా నవీపేటకు ఆర్‌వోబీని మంజూరు చేయాలని కోరారు. నాయకులు సూరిబాబు, జావిద్, జనార్దన్, సాయి, సాయితేజలు పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,900	వెండి (కిలో)	92,000
22 క్యారెట్స్	67,247		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	56	70	గాజరుగడ్డ	40	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	80	120
బీరకాయ	60	80	దోసకాయ	25	50
దొండకాయ	40	60	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	80	100	గోబిగడ్డ	25	50
కాకరకాయ	60	90	గోబిపువ్వు	30	60
వంకాయ	40	60	బీట్‌రూట్	30	60
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	70	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	80	110	గోరుచిక్కుడు	60	90
పుదీనా	60	90	చిక్కుడుకాయ	90	120
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మహారాజ(తెలుగు)- 1.45, 4.40, 7.35, 10.3
స్క్రీన్-2	ఓమైగాడ్(తెలుగు) - 11.10,4.35 ప్రభుత్వ జూనియర్ కళాశాల (తెలుగు)-1.40 నింద (తెలుగు) - 7.30, 10.25
స్క్రీన్-3	మనమే (తెలుగు)- 1.35, 4.40, 10.30 సందేశం (తెలుగు) - 7.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	మహారాజ(తెలుగు)-11.05, 4.30, 7.35, 10.40-మరణం(తెలుగు)-2.10
స్క్రీన్-2	ఇన్‌సైడ్ అవుట్-2(3డీ ఇంగ్లీష్)-11.30 5.05, ఏ (తెలుగు)-1.50 జహంగీర్ నేషనల్ యూనివర్సిటీ (హిందీ)- 7.25 ముంజ్య(హిందీ)- 10.35
స్క్రీన్-3	ఓ మైగాడ్ (తెలుగు) - 11.15, 7.55 హనీమూన్ ఎక్స్‌ప్రెస్ (తెలుగు) - 2.00 హరోంహర (తెలుగు) - 4.40 చందు చాంపియన్ (హిందీ) - 10.40
స్క్రీన్ -4	ఇట్లు మీ సినిమా (తెలుగు) - 11.45 నింద(తెలుగు)-2.20,7.50 ప్రభుత్వ జూనియర్ కళాశాల (తెలుగు)-5.00 మనమే(తెలుగు)-10.30
దేవి	మహారాజా (తెలుగు)
నటరాజ్	చందు చాంపియన్ (హిందీ)
విజయ్	నింద (తెలుగు)

రహదారిపై గుంతలతో ఇక్కట్లు



డిచ్‌పల్లిలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎదుట రోడ్డుపై ఏర్పడ్డ గుంతలు

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని నిజామాబాద్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంతలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దగ్గరగా వచ్చే వరకు రోడ్డుపై గుంతలు కనిపించకపోవడంతో వేగంగా వచ్చే వాహనదారులు ఆఖరి నిమిషంలో బ్రేక్‌లు వేస్తున్నారు. దీంతో వెనకనుంచి వచ్చే వాహనదారులు ముందున్న వాహనాన్ని ఢీకొని ప్రమాదాలకు గురవుతున్నారు. బుధవారం ముందు వెళుతున్న ఓ కారు సడన్ బ్రేక్ వేయడంతో వెనక వస్తున్న స్కార్పియో ఢీకొట్టింది. అలాగే మూడు రోజుల క్రితం ముందు వెళుతున్న కారు సడన్ బ్రేక్ వేయడంతో వెనక వస్తున్న బైక్ ఢీకొట్టింది. కారులో ఉన్న ఇద్దరు గాయపడ్డారు. ఇలా తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రోడ్డుపై గుంతలను పూడ్చి, మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

హామీలను అమలు చేయాలి



ఖలీల్‌వాడి: గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా సెక్రెటరీ వెంకట్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలను పురస్కరించుకొని సెమినార్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు పెన్షన్ రూ.4వేలు చెల్లించాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. అర్హులైన పేదలందరికీ స్థలాలను ఇచ్చి, ఇళ్ల నిర్మాణానికి రూ. 5లక్షలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు నాగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ రాములు, ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, పెద్ది వెంకట్ రాములు, గంగాధర్, రమేష్ బాబు, శంకర్‌గౌడ్, గంగాధరప్ప, పల్లపు వెంకటేష్, సాయిలు, సూరి తదితరులు పాల్గొన్నారు.